News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :63 | ఖమ్మం | ఆదివారం, ఏప్రిల్ 21, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# కాంగ్రెస్ సర్కారు జోలికొస్తే

# బట్టలూడదీసి కొట్టిస్తా

## కేడీని దించేశాం.. ఇక మోదీనే!'



- ఢిల్లీ మోదీ.. గజ్వేల్ కేడీల కుట్రలు.. ఎవరొచ్చినా మా ప్రభుత్వాన్నేం చేయలేరు
- కేసీఆర్.. నువ్వు ఖాళీ చేయడానికిది ఫుల్‌బాటిల్ కాదు
- ఉచిత విద్యుత్తు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేకపోతున్నరు
- కేసీఆర్ కారు పనైపోయింది.. ఫాంహౌస్ చుట్టూ పాత సామాన్ల వాళ్లు తిరుగుతున్నారు
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి దుర్మార్గుడు
- దుబ్బాకలో రఘునందన్‌ను గెలిపిస్తే ఏం చేశాడు?
- మెదక్ రోడ్‌షోలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..

సిద్దిపేట, : రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి ఢిల్లీ మోదీ, గజ్వేల్ కేడీలు కుట్రలు పన్నుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వారిద్దరూ చీకట్లో మాట్లాడుకుంటున్నారన్నారు. మోదీ వచ్చినా, ఆయన తాత దిగి వచ్చినా తమ ప్రభుత్వాన్ని ఏమీ చేయలేరని చెప్పారు. వంద రోజుల్లోనే ఐదు గ్యారెంటీలు అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. శనివారం మెదక్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి.. మెదక్‌లో జరిగిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'కాంగ్రెస్ పార్టీని ఖాళీ చేస్తానని, 20 మంది టచ్‌లో ఉన్నారని కేసీఆర్ అంటున్నడు.. నువ్వు ఖాళీ చేయడానికి అదేమైన రెండు లీటర్ల ఫుల్‌బాటిల్ అనుకుంటున్నవ.. 20 పెగ్గులేస్తే ఖాళీ అవడానికి అది ఫుల్‌బాటిల్ కాదు. ఇక్కడ కాపలా ఉన్నదెవడు? బిడ్డా.. టచ్‌చేసి చూడు. మాడి మసైపోతావు. మర్యాదగా ఉండడానికి నేనేమైనా జైపాల్‌రెడ్డి, జానారెడ్డి అనుకున్నవా? మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో బట్టలూడదీసి రోడ్లమీద ఉరికిచ్చి కొట్టిస్తా. ప్రజలెన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొడతావా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబరులో కేడీని గద్దె దించామని ఇప్పుడు మోదీని బొందపెడతామని చెప్పారు.

## నేను బచ్చా అయితే... నా చేతిలో చిత్తుచిత్తుగా ఓడిన నిన్నేమనాలి?

### చంద్రబాబుపై సీఎం జగన్ ఫైర్



- అనకాపల్లి జిల్లా చింతపాలెంలో మేమంతా సిద్ధం సభ
- చింతపాలెంలో జనసముద్రం కనిపిస్తోందన్న సీఎం జగన్
- సిద్ధం సభలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు, బస్సులు పరిగెడుతున్నాయని వెల్లడి

**సీకే న్యూస్ హైదరాబాద్ :** ఏపీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇవాళ అనకాపల్లి జిల్లా చింతపాలెంలో మేమంతా సిద్ధం సభకు హాజరయ్యారు. నేడు చింతపాలెంలో జనసముద్రం కనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. పెత్తందార్లపై యుద్ధం ప్రకటించడానికి వచ్చిన సైన్యంలా ఉందని అభివర్ణించారు. చేసిన మంచి ఏదీ లేక మోసాలు, కుట్రలు, అబద్ధాలు,

వివరాలు 2లో..

## బీఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలు

- కేసీఆర్ కోటరీ వల్లే ఈ దుస్థితి
- నాయకత్వంపై విశ్వాసం లేకనే నేతలు పోతున్నరు
- నాకు ఏ పార్టీతో సంబంధం లేదు



**సీకే న్యూస్ హైదరాబాద్ ::** శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కోటరీ వల్లే బీఆర్ఎస్ పార్టీకి ఈ దుస్థితి నెలకొందని ఆరోపించారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు నేతలకు కేసీఆర్ అపాయింట్మెంట్ ఇవ్వలేదన్నారు. నాయకత్వంపై విశ్వాసం లేకనే నేతలు పార్టీ వీడుతున్నారని

వివరాలు 2లో..

## ఖాళీ జాగా కనిపిస్తే

## కబ్జా చేయడమే వైసీపీ పని

- శ్మశానాలనూ వదల్లేదని ఆరోపణ
- రాష్ట్రంలోని వక్ఫ్ బోర్డు భూముల్లో 80 శాతం ఆక్రమణ
- ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలను అమలుచేయలేదని విమర్శ



వివరాలు 2లో..

## ప్రజలపై పన్నుల భారం మోపం



- అదనపు రాబడి మార్గాలను అన్వేషిస్తున్నాం
- ఉద్యోగులకు 1వ తేదీనే వేతనాలు ఇస్తున్నాం
- 4 నెలల్లో తీసుకున్న అప్పు 17,615 కోట్లే
- అసలు, వడ్డీ.. 26,374 కోట్లు చెల్లించాం
- ఇప్పటిదాకా 29,370 పోస్టుల భర్తీ
- ఎన్నికల కోడ్ ముగియగానే రుణ మాఫీ
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

వివరాలు 2లో..

# కాంగ్రెస్ సర్కారు జోలికొస్తే బట్టలూడదీసి కొట్టిస్తా

- మొదటి పేజీ తరువాయి

125 రోజుల్లో 35 కోట్ల మంది ఆడబిడ్డలు ఉచితంగా బస్సు ప్రయాణం చేశారని, తమ అమ్మగారింటికి, అత్తగారింటికి, జాతర్లకు తృప్తిగా పోయివస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మహిళల ఆనందాన్ని చూడలేక వాళ్ల కళ్లల్లో జీడి పోసుకుంటున్నారని మండిపడ్డారు. పేదలకు వైద్యం అందించకుండా అడ్డుపడటానికి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్‌ను మోదీ, కేసీఆర్‌లు రూ.1200 చేశారని చెప్పారు. తాము ఆడబిడ్డలను ఆదుకునేందుకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. పేదవాళ్లకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు ఇవ్వడాన్ని కూడా ఓర్చుకుంటలేరని.. మోదీ, కేసీఆర్ కడుపులు మండుతున్నాయని దుయ్యబట్టారు. గతంలో వైఎస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లను డబ్బా ఇళ్లని విమర్శించిన కేసీఆర్ అనే దద్దమ్మ, సన్నాసి మెదక్ జిల్లాలో ఎన్ని ఇళ్లు ఇచ్చాడో చెప్పాలని ప్రశ్నించారు. కమీషన్లు ఇచ్చిన వాళ్లకే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ద్వారా రూ.22,500 కోట్లతో 4 లక్షల ఇళ్లను అందజేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

**మెదక్ చర్చి, ఏడుపాయల దుర్గమ్మ సాక్షిగా..**

మెదక్ చర్చి, ఏడుపాయల వనదుర్గమ్మ సాక్షిగా వచ్చే పంద్రాగస్టు లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేసే బాధ్యత తానే తీసుకుంటానని రైతులకు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. వచ్చే వానాకాలంలో పండించే వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి, కొనుగోలు చేస్తామని చెప్పారు. మామ, అల్లుళ్లు కలిసి మెదక్‌లో ఏం చేశారని ప్రశ్నించారు. అయ్య పేరు, మామ పేరు చెప్పి అధికారంలోకి రాలేదని, నీలాంటి వాళ్లను తొక్కుకుంటూ వచ్చామని రేవంత్ అన్నారు. మోదీ ప్రభుత్వాన్ని బండ కేసి కొట్టాలని, రైతులను చంపిన బీజేపీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ మెదక్ ప్రాంతానికి చేసిందేమీ లేదని రేవంత్ అన్నారు. ఆయన పనైపోయిందని, లేవలేకుంటా పడ్డారని దుయ్యబట్టారు. కారేమో కారా?నాకు పోయిందని, తుక్కు కింద తూకం పెట్టి అమ్మాల్సిందేనని ఎద్దేవా చేశారు.

**వాళ్లిద్దరికీ ఒటేస్తే మురిగిపోయినట్లే..**

మెదక్ లోకసభ స్థానం నుంచి ముదిరాజ్ బిడ్డ నీలం మధుకు టికెట్ ఇచ్చామని, గెలిపించాలని రేవంత్ కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామారెడ్డి ఒక ఖాసీం రజ్వీ అని, మల్లన్నసాగర్‌లో 14 గ్రామాలను ముంచిన దుర్మార్గుడని ఆరోపించారు. కలెక్టర్‌గా ఉండి 50 వేల ఎకరాలు గుంజుకొని వందలాది మంది రైతుల కుటుంబాల మీద కేసులు పెట్టించాడన్నారు. నిజాం రాజుకు ఖాసీం రజ్వీ ఎలాగో.. కేసీఆర్‌కు వెంకట్రామారెడ్డి అలాగే గులాంగిరి చేసి ప్రజలను ఇబ్బంది పెట్టాడని గుర్తుచేశారు. కేసీఆర్‌కు బువ్వ లేనప్పుడు బుక్కెడు బువ్వ పెట్టిన మదన్‌రెడ్డిని కాదని కోట్లు కొల్లగొట్టిన వ్యక్తికి టికెట్ ఇచ్చారని ఆరోపించారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు దుబ్బాక ఉప ఎన్నికలో ఎన్నో హామీలు ఇచ్చి ఎగ్గొట్టినందుకు ఓడగొట్టారని వివరించారు. తనను గెలిపిస్తే కేంద్రం నుంచి వేల కోట్లు తెస్తానని చెప్పిన రఘునందన్ ఎన్ని వేల కోట్లు తెచ్చాడో చెప్పాలని సవాల్ విసిరారు. వీరిద్దరికీ ఓట్లేస్తే మురిగిపోయినట్లేనన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని కోరారు. 1980లో మెదక్ ఎంపీగా గెలిచిన ఇందిరాగాంధీ.. ప్రధానమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇక్కడ అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసి, లక్షలాది మందికి ఉపాధి కల్పించారని తెలిపారు. ఆమె మెదక్ ఎంపీగా ఉన్నప్పుడే తుదిశ్వాస విడిచారని విచారం వ్యక్తం చేశారు. మెదక్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చిన ఇందిరమ్మ రుణం తీర్చుకోవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. గత 25 ఏళ్లుగా బీజేపీ, బీఆర్ఎసలను ఇక్కడ గెలిపిస్తే ఒక్క పరిశ్రమను కూడా తేలేదని ఆరోపించారు.

కాగా, ప్రచారంలో భాగంగా భువనగిరిలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం పర్యటించనున్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రఛారం నిర్వహించనున్నారు.

మెదక్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు శనివారం తన నామినేషన్ సమర్పించడానికి అట్టహాసంగా ఏర్పాట్లు చేసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు సైతం హాజరయ్యారు. అయితే ప్రణాళికాలోపం కారణంగా మధు నామినేషన్ దాఖలు చేయలేకపోయారు. ఉదయం 11 నుంచి 3 గంటల వరకు నామినేషన్ పత్రాలను స్వీకరిస్తారు. సీఎం రోడ్ షో తర్వాత నామినేషన్ దాఖలు చేయాలని భావించారు. కానీ, ఆయన ఆలస్యంగా రావడంతో రోడ్‌షో పూర్తయ్యేసరికి సమయం మించిపోయింది. ఇప్పటికే ఈ నెల 18న నీలం మధు తరఫున మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ నామినేషన్ దాఖలు చేశారు.

# నేను బచ్చా అయితే... నా చేతిలో చిత్తుచిత్తుగా ఓడిన నిన్నేమనాలి?

- మొదటి పేజీ తరువాయి

పొత్తులతో వస్తున్న వారిని ఈ ఎన్నికల్లో ఎదుర్కొంటున్నాం... మీరంతా సిద్ధమేనా? అని ప్రశ్నించారు. ప్రతి ఇంటికి, ప్రతి వర్గానికి మంచి చేసి, చేసిన మంచిని చూపించి మనం ఎన్నికలకు వస్తున్నాం అని వివరించారు. చేసిన మంచి ఏదీ లేక... మేం వస్తే ఇది చేస్తాం, ఇకమీదట ఇది చేస్తాం అంటూ మళ్లీ భ్రమలు కల్పిస్తున్న ఇలాంటి అన్యాయస్తులను ఓడించేందుకు మీరంతా సిద్ధమేనా? అని అన్నారు.

"జగన్ ను ఓడించాలని వారు... పేదలను గెలిపించాలి, ఇంటింటి అభివృద్ధి కొనసాగించాలని మనం చేయబోతున్న ఈ పోరాటంతో 2024 ఎన్నికలు చరిత్రలో నిలిచిపోతాయి. అందుకు మీరంతా సిద్ధమేనా? మన ఈ సిద్ధం సభలను చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు, బస్సులు పరిగెడుతున్నాయి. ఆ ఉక్రోషం, కడుపుమంట భగ్గుమని చంద్రబాబు నాపై రాళ్లు వేయమంటున్నాడు, నన్ను దగ్ధం చేస్తానంటున్నాడు.

ఇదీ చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మల అజెండా. దీనికోసం వాళ్లకు అధికారం కావాలట... జగన్ ను కొట్టడానికి, జగన్ కు హాని చేయడానికి, రాష్ట్రాన్ని దోచుకోవడానికి, దోచుకున్నది పంచుకోవడానికి వీళ్లకు అధికారం కావాలట. ఈ మధ్య బాబు ఏమంటున్నాడంటే... జగన్ ఒక బచ్చా అని కూడా అంటున్నాడు. అయితే, కృష్ణుడిని బచ్చా అనుకున్న కంసుడు, పూతన, కాళిందిని చూస్తే బాబు గుర్తుకు వస్తున్నారు. రాముడ్ని బచ్చా అనుకున్న సుబాహుడు, మారీచుడు ఇప్పుడు రామోజీ వేషంలోనూ, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ వేషంలోనూ కనిపిస్తున్నారు. హనుమంతుడ్ని బచ్చా అనుకున్న రావణుడు కూడా వీళ్లను చూస్తే గుర్తుకొస్తున్నాడు. చరిత్రలో పోయే కాలం వచ్చినప్పుడు విలన్లందరికీ కూడా అటువైపున నిల్చున్నవారు బచ్చాల్లాగానే కనిపిస్తారు. అయ్యా చంద్రబాబూ... నువ్వు బచ్చా అంటున్న నేను అందరికీ మంచి చేసి ధైర్యంగా ప్రజల్లోకి వస్తున్నా. మరి నువ్వు 14 ఏళ్లు సీఎంగా చేశావు కదా... పేదలకు నువ్వు చేసిన మంచి ఉంటే బచ్చాను చూసి ఎందుకు భయపడుతున్నావు? పొత్తుల కోసం ఎందుకు ఎగబడుతున్నావు? ఈ 75 ఏళ్ల వయసులో నువ్వు పదిమందిని ఎందుకు పోగేసుకోవాల్సి వస్తోంది?

ఇవాళ ఇంటింటికీ మంచి చేసిన మీ బిడ్డ చుట్టూ ఎంతమంది బాణాలు పట్టుకుని ఉన్నారో గమనించండి. మీ బిడ్డ ఒక్కడూ ఒకవైపున... అటువైపున చంద్రబాబు, ఒక ఈనాడు, ఒక ఆంధ్రజ్యోతి, ఒక టీవీ5, ఒక దత్తపుత్రుడు, ఓ బీజేపీ, ఓ కాంగ్రెస్... వీళ్లందరూ సరిపోరన్నట్టుగా కుట్రలు, మోసాలు, అబద్ధాలు... వీరందరూ కలిసి మీ బిడ్డ ఒక్కడి మీద బాణాలు, రాళ్లు, ఆయుధాలు పట్టుకుని చుట్టూ నిలబడి ఉన్నారు. వీళ్లందరి మధ్య మీకు మంచి చేసిన మీ బిడ్డ ఒక్కడే నిలబడి ఉన్నాడు.

మరి మీ బిడ్డ జగన్ కు తోడెవరు...? జగన్ కు తోడు ఆ దేవుడు, కోట్లమంది పేదలు, ఇంటింట్లో ఉన్న అక్కచెల్లెమ్మలు అని గర్వంగా చెప్పుకుంటున్నా. నేను సింగిల్ గానే వస్తున్నా నీకెందుకయ్యా బాబూ ఇంత భయం? సింగిల్ గా వస్తున్న ఒక్కడ్ని ఎదుర్కోవడానికి ఇన్ని నక్కలు ఏకమవుతున్నాయి.

అయ్యా బాబూ... నేను బచ్చా అయితే నా చేతిలో చిత్తుచిత్తుగా ఓడిపోయి కేవలం 23 మంది ఎమ్మెల్యేలను మాత్రమే గెలిపించుకున్న నిన్ను ఏమనాలి? నేను బచ్చా అయితే... ఐదేళ్ల తర్వాత కూడా నాతో పోటీకి నువ్వొక్కడివే రావడానికి నీకు ధైర్యం చాలడంలేదు... అరడజను మందిని వెనకేసుకుని వస్తున్న నిన్ను ఏమనాలి?

నేను బచ్చా అయితే... ఈ 58 నెలల్లో గ్రామాలకు, రైతులకు, పేదలకు, అక్కచెల్లెమ్మలకు, పిల్లలకు, అవ్వాతాతలకు, సామాజిక వర్గాలకు నేను చేసిన మంచి, ఇంటింటికీ చేసిన అభివృద్ధి... నువ్వు 14 ఏళ్లు సీఎంగా ఉన్నా ఎందుకు చేయలేకపోయావు బాబూ? నిన్ను ఏమనాలి?" అంటూ సీఎం జగన్ వాడీవేడిగా ప్రసంగించారు.

# ప్రజలపై పన్నుల భారం మోపం

ప్రభుత్వ రాబడుల్లో లీకేజీలను అరికడుతూ ప్రజలపై అదనంగా ఎలాంటి పన్నుల భారం మోపకుండా తమ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్తు శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. అధిక ఆదాయాన్ని తెచ్చి పెట్టే వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖల రాబడుల్లో ఎలాంటి లొసుగులు లేకుండా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా అధికారిక తప్పిదాలు లేకుండా చూడడం, పన్ను ఎగవేతలను అరికట్టడం, పాత బకాయిలను వసూలు చేయడం వంటి చర్యల ద్వారా రాబడులను పెంచడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రస్తుత ఉన్నవే కాకుండా... ఇతర రాబడి మార్గాలనూ అన్వేషిస్తున్నామన్నారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు అందిస్తున్నామని, అదే సమయంలో ప్రజా సంక్షేమ పథకాలకు నిధుల చెల్లింపులను ఆపడం లేదని వివరించారు. గత డిసెంబరు నుంచి ఈ ఏప్రిల్ 15 వరకు రూ. 66,507 కోట్లను వ్యయం చేశామని వివరించారు. ఇందులో ఉద్యోగుల వేతనాలకు రూ. 22,328 కోట్లు, ప్రభుత్వ అప్పులకు సంబంధించి అసలు, వడ్డీ చెల్లింపులకు రూ.26,374కోట్లు వెచ్చించామని వెల్లడించారు. రైతుభరోసా కింద రూ.5,575 కోట్లు, చేయూత పథకానికి రూ.3,840 కోట్లు, మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి రూ. 1,125 కోట్లు, గృహజ్యోతి కింద విద్యుత్తు సబ్సిడీకి రూ.200 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.189 కోట్లు, మహాలక్ష్మి(గ్యాస్ సబ్సిడీ) కింద రూ.80 కోట్లు, వ్యవసాయ విద్యుత్తు సబ్సిడీకి రూ.3,924 కోట్లు, బియ్యం సబ్సిడీకి రూ.1,147 కోట్లు, రైతు బీమాకు రూ.734 కోట్లు, డైట్ చార్జీలకు రూ.418 కోట్లు, మధ్యాహ్న భోజనం కింద రూ.52 కోట్లు, అంగన్‌వాడీ సిబ్బంది వేతనాలకు రూ.69 కోట్లు, హెూంగార్డ్స్ వేతనాలకు రూ.186 కోట్లు, డ్వాక్రా మహిళలకు రూ.267 కోట్లు... మొత్తం రూ.66,507 కోట్లను వెచ్చించామని వివరించారు. రైతు భరోసా పథకం కింద 5 ఎకరాల లోపు ఉన్న 64,75,319 మంది రైతులకు రూ.5,575 కోట్లను చెల్లించామన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే రైతు రుణమాఫీ అమలు చేస్తామని ప్రకటించారు.

**లోటు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని అప్పగించారు**

బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు రూ.3,960 కోట్ల లోటుతో ఆర్థిక శాఖను అప్పగించిందని భట్టి విమర్శించారు. అయినా... తాము తక్కువ అప్పులు తీసుకుని, ఎక్కువ మొత్తంలో అసలు, వడ్డీ చెల్లింపులు జరిపామన్నారు. డిసెంబరు నుంచి ఏప్రిల్ 15 వరకు రూ.17,615 కోట్ల అప్పులు తీసుకోగా... గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించి అసలు, వడ్డీల కింద రూ.26,374 కోట్లను చెల్లించామని వివరించారు. మూలధన వ్యయం కింద రూ.7,135 కోట్లను వెచ్చించామన్నారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులను కూడా ప్రాధాన్య క్రమంలో చెల్లిస్తున్నామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 11,062 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేశామని భట్టి గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 503 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చిందని, కానీ... తాము మరో 64 పోస్టులను అదనంగా జత చేసి, 563 పోస్టులతో రివైజ్డ్ నోటిఫికేషన్‌ను జారీ చేశామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖలో 5,378 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, డిసెంబరు 7న తమ ప్రభుత్వం ఏర్పాటయ్యాక... మొత్తం 29,370 పోస్టులను భర్తీ చేసిందని, ఈమేరకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు కూడా అందజేసిందని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో కమీషన్ల కోసమే యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ల నిర్మాణం చేపట్టారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. త్వరలో కొత్త విద్యుత్ పాలసీ తేనున్నామన్నారు. రానున్న రోజుల్లో కరెంట్ బిల్లులను పెంచబోమన్నారు.

## బీఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలు

- మొదటి పేజీ తరువాయి

చెప్పారు. గులాబీ పార్టీలో అంతర్గత సమస్యల వల్ల తన కుమారుడు పోటీకి దూరంగా ఉన్నారని తెలిపారు. తనకు ప్రస్తుతం ఏ పార్టీతో సంబంధం లేదన్నారు. ఒకనాడు జేబులో రూ.500 కూడా లేని వ్యక్తులు ఇవాళ కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని అన్నారు.

## హామీలపై నిలదీస్తే రేవంత్ రెడ్డి అసహనంతో మాట్లాడుతున్నారు

హామీలపై నిలదీస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనంతో మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆయన ముఖ్యమం త్రి పదవిలో ఉండి స్థాయికి తగినట్లుగా మాట్లాడటం లేదన్నారు. సింగూరు జలాలు మెదక్‌కు దక్కేలా చేసింది కేసీఆరే అన్నారు. పార్టీ మారితే వెంటనే అనర్హత వేటు వేయాలని రాహుల్ గాంధీ అంటున్నారని.. కానీ తెలంగాణలో కాంగ్రెస్ మాత్రం తమ పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని ముఖ్యమంత్రి గొప్పలు చెప్పుకుంటున్నారని... మరి ఒకటో తేదీనే వేతనాలిస్తే గురుకులాల్లో పని చేస్తున్న కంప్యూటర్ టీచర్లకు మూడు నెలలుగా జీతాలు ఎందుకు అందడం లేద్న? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నాయి కానీ ఆచరణ గడపదాటడం లేదన్నారు. వేతనాలు సరిగా లేక ఐసీటీ కంప్యూటర్ టీచర్లు అప్పులపాలై ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## హత్యలు ఆపండి.. లేదంటే వైసీపీ నుంచి వచ్చే రియాక్షన్ తట్టుకోలేరు

మనుషుల ప్రాణాలు తీసేందుకు కూడా టీడీపీ నేతలు వెనుకాడటం లేదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. టీడీపీ కార్యకర్తలు బైక్ తో ఢీకొట్టడం వల్లే వైసీపీ కార్యకర్త వెంకటరెడ్డి చనిపోయారని తెలిపారు. లోకేశ్ నామినేషన్ సమయంలో జరిగిన గొడవలో వెంకటరెడ్డి మృతి చెందారు. తెలుగుదేశం పార్టీ హింసా రాజకీయాలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. మనుషుల ప్రాణాలు తీసేందుకు కూడా వెనుకాడటం లేదని అన్నారు. తాము ఎంతో సంయమనాన్ని పాటిస్తున్నామని, నిగ్రహంతో ఉన్నామని చెప్పారు. ఇప్పటికైనా దాడులు, హత్యలు ఆపాలని... రెచ్చగొట్టడం మానాలని దండం పెట్టి అడుగుతున్నామని అన్నారు. లేకపోతే వైసీపీ నుంచి వచ్చే రియాక్షన్ ను తట్టుకోలేరని హెచ్చరించారు. దాడులు వాళ్లే చేసి ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీకి ఇవే ఆఖరి ఎన్నికలని చెప్పారు. వెంకటరెడ్డి కుటుంబానికి వైసీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా చేయడమే వైసీపీ పని

ఆంధ్రప్రదేశ్ లో అధికార పార్టీ అవినీతికి అంతేలేకుండా పోయిందని టీడీపీ అధినేత చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి ఆరోపించారు. కుప్పం జిల్లాలో నారా భువనేశ్వరి పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. శనివారం ఉదయం సామగుట్టపల్లి కదిరి నరసింహ స్వామి ఆలయంలో భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుప్పంలోని టీడీపీ ఆఫీసు వద్ద ముస్లిం మహిళలతో మాట్లాడారు. రాష్ట్రంలో వైసీపీ నేతల భూ ఆక్రమణలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా చేసేస్తున్నారని మండిపడ్డారు. ప్రార్థనా స్థలాలతో పాటు శ్మశానాలనూ వదలడంలేదని తీవ్ర విమర్శలు చేశారు. వక్ఫ్ భూముల్లో దాదాపు 80 శాతం భూములను వైసీపీ ఆక్రమించిందని చెప్పారు. ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలను ఐదేళ్ల పాలనలో జగన్ నెరవేర్చలేదని భువనేశ్వరి ఆరోపించారు. మిస్బా ఆత్మహత్య ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని చెప్పారు. కాగా, చంద్రబాబు 75వ పుట్టిన రోజు వేడుకను నారా భువనేశ్వరి బస చేస్తున్న పీసీఎస్ మెడికల్ కాలేజీలో ఘనంగా నిర్వహించారు. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిమిని రవి నాయుడు, భువనేశ్వరి టీమ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా భువనేశ్వరి కేక్ కట్ చేసి తన టీమ్ సభ్యులకు పంచారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, డాక్టర్ సురేష్, టీడీపీ కుప్పం నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ణాటకలో ప్రచారం కోసం బెంగళూరుకు చేరుకున్న రేవంత్ రెడ్డి

**బెంగళూరులోని సర్వజ్ఞనగర్‌లో రోడ్డు షో నిర్వహించనున్న రేవంత్ రెడ్డి**

**ఆ తర్వాత మార్తనహల్లిలోని బహిరంగ సభలో పాల్గొననున్న తెలంగాణ సీఎం**

**అనంతరం హెూంగసాంద్ర కార్నర్ మీటింగ్‌లో పాల్గొననున్న రేవంత్ రెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కర్ణాటకలో ప్రచారం చేయనున్నారు. ఇందుకోసం శనివారం సాయంత్రం బెంగళూరుకు చేరుకున్నారు. ఆయన బెంగళూరులోని సర్వజ్ఞనగర్‌లో రోడ్డు షో నిర్వహించనున్నారు. ఆ తర్వాత మార్తనహల్లిలోని బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం హెూంగసాంద్ర కార్నర్ మీటింగ్‌లో పాల్గొంటారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఆయన పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం నిర్వహించనున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అంతకుముందు మెదక్ లోక్ సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు తరఫున ప్రచారం నిర్వహించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన సివిల్స్ ర్యాంకర్ అనన్యరెడ్డి

**అనన్యరెడ్డికి శాలువ కప్పి సత్కరించిన సీఎం రేవంత్ రెడ్డి**

**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**సివిల్స్‌లో థర్డ్ ర్యాంక్ సాధించిన అనన్యరెడ్డి**

సివిల్స్ థర్ట్ ర్యాంకర్ అనన్యరెడ్డి శనివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ముఖ్యమంత్రి ఆమెకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు. అనన్యరెడ్డి తొలి ప్రయత్నంలోనే మూడో ర్యాంకు సాధించారు. తెలంగాణ విద్యార్థినికి వరుసగా రెండోసారి మూడో ర్యాంకు వచ్చింది. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే సివిల్ సర్వీసెస్ పరీక్ష 2023లో తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు సత్తా చాటారు. తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు అరవై మంది విజేతలుగా నిలిచారు. మహబూబ్ నగర్‌కు చెందిన దోనూరి అనన్యరెడ్డి తొలి ప్రయత్నంలో జాతీయస్థాయిలో మూడో ర్యాంకు సాధించారు. దీంతో ఆమెకు అభినందనలు వెల్లువెత్తాయి.

# మార్నింగ్ వాక్ లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

● బీఆర్ఎస్ నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్





**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ వనపర్తి పట్టణంలో శనివారం మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం, ఎకో పార్క్ లో మార్నింగ్ వాక్ లో పాల్గొన్న ఆయన వాకర్స్ తో మాట్లాడి, వారితో కొద్దిసేపు షటిల్,క్రికెట్ ఆడారు. అనంతరం మర్రికుంట సంతలో వ్యాపారస్తులను కలిసి క్రయ,విక్రయాలను అడిగి తెలుసుకుని వారి సాధక బాధకలను విన్నారు. మార్కెట్ యార్డ్ లో హమాలీలతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.స్థానికులతో కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రజలందరినీ ఆదుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు అనంతరం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వగృహంలో అల్పాహారం చేశారు. ఆయనతోపాటు మార్నింగ్ వాక్ లో పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,నాగర్ కర్నూల్ పార్లమెంట్ మీడియా ఇంచార్జి అభిలాష్ రావు, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్, ఎస్టీసెల్ నాయకులు జాత్రు నాయక్,చంద్రశేఖర్ నాయక్,మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్లు నాగన్న యాదవ్,బండారు కృష్ణ,పరంజ్యోతి,కంచ తిరుమల్,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ డీ ఏ కూటమిఅభ్యర్థులవిజయం తథ్యం బీజేపీ రాష్ట్ర నాయకులు గిద్దలూరి మనోజ్ కుమార్



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (20-04-2024)**తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గ కూటమిఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ని, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ వరప్రసాద్ రావ్ ని గెలిపించాలని భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం, గిద్దలూరు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలో ప్రచారంనిర్వహించడం జరిగింది.

భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలో ఎన్డీఏ గూడూరు నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ని, తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావ్ ని గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి విజయం తథ్యం , వైసిపి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని ప్రజల్లో కూడా మార్పు వచ్చిందని అందరు కూడా ఎన్ డి ఏ కు మద్దతుగా ఉన్నారని,గూడూరు నియోజకవర్గంలో మరియు తిరుపతి పార్లమెంటులో ఎన్డీఏ కూటమి భారీ మెజార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు మహేష్ , బీజే వైఎం పట్టణ బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు శివశంకర్, నవీన్, కిరణ్,ప్రదీప్ పాల్గొన్నారు.

# నీలం మధు నా నిమిషం మద్దతుగా మెదక్ బయలుదేరిన పోలంపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు



**చేగుంట. ఏప్రిల్ 20( సి కే న్యూస్ )**చేగుంట మండల్ పోలంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ . నాడు శనివారం 20 04.2024 నాడు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారంగా .కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి ముదిరాజ్ ముద్దుబిడ్డ నీలం మధు అన్న. నామినేషన్ సందర్భంగా వారికి మద్దతుగా పోలంపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మెదక్ బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో. యాట సత్యం. కొండి రాజు. దొడ్లే సురేష్. యాట యాదగిరి. కొండి స్వామి. యాట ఎల్లం. దొడ్ల రాజు. కర్రి కిషన్ పాల్గొనడం జరిగింది

# కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 20.**భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో ఈరోజు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని ఇంటింటి ప్రచారంను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.యన్.రెడ్డి ,స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలె చంద్రశేఖర్ ,పార్లమెంట్ కన్వీనర్ బంధారపు లింగస్వామి గౌడ్ హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే కావున భువనగిరి పార్లమెంట్లో బూర నర్సయ్య గౌడ్ కచ్చితంగా గెలవడం వల్ల భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి జరుగుతుందని అన్నారు, బిజెపి గెలవడం వల్ల కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన ప్రతి పథకం క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్తుందని అన్నారు, ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ గారికి దక్కుతుంది అని ఈ సందర్భంగా వారు అన్నారు ,తెలంగాణ లో టిఆర్ఎస్ పని ఐపోయింది, కాంగ్రెస్ అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ప్రజలను మోసం చేసిందని అన్నారు ఈ రెండు పార్టీలు అమలుకాని హామీలతో , తెలంగాణ ప్రజలను ఆకర్షించడానికి ఉచిత పథకాలకు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఉచితంగా ఇవ్వాల్సిన విద్య వైద్యం మౌలిక సదుపాయాలను ప్రజల నుండి దూరం చేస్తున్నారని అన్నారు .టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేయడం వృధా అని అన్నారు ,ప్రజలు బీజేపీ కి ఓటు వేయాలని నిర్ణయించుకున్నారు అని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, సీనియర్ నాయకులు సత్తయ్య కణతాల అశోక్ రెడ్డి జిల్లా కార్య వర్గ సభ్యులు భచ్చు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మారోజు అనిల్ కుమార్ ,లోడే లింగస్వామి , మండల కమిటీ సభ్యులు సంతోష్ దయ్యాల వెంకటేశం, అప్పిశెట్టి సంతోష్,మైసొల్ల మచ్చ గిరి, మందుల నాగరాజు, మోర్చా అధ్యక్షులు కొత్త రామచంద్రం వెలిమినేటి వెంకటేశం బీజేవైఎం నాయకులు బుంగమట్ల మహేష్ ,రేగురి అమరేందర్, దంతూరి అరుణ్,ఏళ్ళంకి మురళి, ఎర్రబోలు జంగయ్య, పాతకోట నరేష్,మైసొల్ల హరీష్,పుండరీకం కట్ట బిక్షం శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు

# పార్లమెంటు ఎలక్షన్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కట్ట శ్రీనివాస్ ముదిరాజ్

కొల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కట్ట శ్రీనివాస్ ముదిరాజ్



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** నాగర్ కర్నూల్ బీఆర్ఎస్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలో సాయంత్రం సమయంలో మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కొల్లాపూర్ నియోజకవర్గ చౌరస్తాలో ప్రతి కిరాణం షాపులు సందర్శించి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది ప్రచార సమయంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రతి షాపులలో ప్రజలు అనేక రకాలైన సమస్యలతో కరెంటు లేక ఇన్వర్టర్ వాడుతున్నారని పలు సమస్యలపై ఆరా తీశారు ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ మంత్రి గా ఉన్న జూపల్లి కృష్ణారావు సొంత నియోజకవర్గంలోని ఈ విధంగా ప్రజలు కరెంటు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మండిపడడం జరిగింది రానున్న రోజుల్లో ఎంపీ గా గెలిస్తే పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాల ప్రజలను ఆదుకుంటానని ఆయన మాట్లాడుతూ ప్రజలకు భరోసా ఇచ్చారు అలాగే కట్ట శ్రీనివాస్ ఫోటో స్టూడియో షాప్ లోకి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆయన ఆహ్వానించారు అనంతరం ఆయనకు శాలువాతో సన్మానం చేసి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుమతిగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు కట్ట శ్రీనివాస్ ముదిరాజ్ బీఆర్ఎస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నేత బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కట్టా శ్రీనివాస్ మరియు బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్షలో విజన్ వివేకానంద కోచింగ్ సెంటర్ నుండి 13 మంది విద్యార్థులు అర్హత.....



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 20 :**టీజీ సెట్ బోర్డ్ శుక్రవారం నాడు ప్రకటించినటువంటి గురుకుల పాఠశాల ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలో ఆలేరు పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న విజన్ వివేకానంద కోచింగ్ సెంటర్ నందు 2023-24 సంవత్సరానికి 20మంది విద్యార్థులు కోచింగ్ ఇవ్వగా 13మంది విద్యార్థులు ప్రవేశ పరిక్షలో అర్హత సాధించడం జరిగింది..విజయం సాధించిన విద్యార్థులు రేగళ్ల విశాల్,బీజం మనోజ్ కుమార్,మామిడాల మనీష్,గుజ్జా యశ్వంత్,బాల్దే హరిచరణ్,భైరి శ్రీవల్లి,గుగులోత్ హైనానంద శ్రీ, చింతకింది గౌతమ్ కుమార్,బానోత్ శృతి, మాలోత్ శివ కుమార్, బస్వారాజు కీర్తన,చీర భవ్యశ్రీ,చక్కిళ్ల రమశ్రీ మొత్తం 13 మంది అర్హత సాధించారు.కోచింగ్ సెంటర్ ప్రారంభించిన అనతికాలంలోనే ఎన్నో విజయాలను తమ సొంతం చేస్కుని,గడిచిన గత 7 బ్యాచ్ లో 210 మంది విద్యార్థులు కోచింగ్ ఇవ్వగా 191మంది అర్హత సాధించారు..

అర్హత సాధించిన విద్యార్థులకు మరియు వారి కృషికి తోడ్పాటు అందించిన వారి తల్లిదండ్రులకు సంస్థ అధినేత కమలాకర్,సంస్థకు వెన్నంటూ ఉంటూ సహాయ సహకారులు అందిస్తున్న వి ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ నాలం అయ్యప్ప,అధ్యాపకులు మధుసూదన్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ..

# భద్రాచలం 141 బెటాలియన్ సి ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ ఔదార్యం.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 20,**సిఆర్పిఎఫ్ క్యాంపు సమీపంలో పురుషోత్తపట్నం వద్ద తాటాకుల గూడానికి చెందిన శివ అనే యువకుడు బైక్ పై వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై చావు బతుకుల మధ్య కొట్టు మిట్టాడుతుండగా ఆ గిరిజన యువకుడిని గుర్తించిన సి ఆర్ పి ఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ యాకూబ్ పాషా అతనికి ప్రథమ చికిత్సను అందించి హుటాహుటిన సిఆర్పిఎఫ్ బెటాలియన్ కు చెందిన అంబులెన్స్ అంబులెన్స్ డ్రైవర్ కజేంద్రన్ సహాయంతో ప్రమాదానికి గురైన వ్యక్తిని అంబులెన్స్ సహాయంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి ఆసుపత్రి సూపరింటెంట్ రామకృష్ణతో మాట్లాడి అత్యవసర వైద్యం అందించి ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడి తన బాధ్యతను చాటుకున్నాడు.

ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడిన సిఆర్పిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ యాకూబ్ ను సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ అధికారులు అభినందించారు.

# ఎండలు మండుతున్నాయి పని వేళలు మార్చండి.

● ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఎస్ ఓ టు జిఎం బి శ్యాంసుందర్ కి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ కార్మికులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 20,**ప్రతి సంవత్సరం మేలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయితే ఈ సంవత్సరం ఏప్రియల్ నెలలోనే ఎండలు దంచి కొడుతున్నాయని దయచేసి యాజమాన్యం స్పందించి పని వేళలు మార్చాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు శనివారం సాయంత్రం ఏరియా ఎస్ ఓ టు జిఎం బి శ్యాంసుందర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో పారిశుధ్యం రోడ్స్ క్లీనింగ్, ఉద్యానవనాల కాంటాక్ట్ కార్మికుల పని వేళలు మార్చాలని యాజమాన్యం సానుకూలంగా స్పందించాలని కోరారు, అదేవిధంగా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకంలో నిర్వాసితులకు మరియు ఉపాధి కోల్పోయిన వార్డు బాయ్ లకు న్యాయం చేయాలి కాంట్రాక్టర్ల అవినీతిపై విచారణ జరిపించి నిర్వాసితులకు పరుగు పందెంలో అర్హత సాధించిన నిరుద్యోగులకు న్యాయం చేయాలి , ప్రవేట్ సెక్యూరిటీ గార్డులు అందరికీ ఖాకీ యూనిఫామ్ ఇవ్వాలి , విధి నిర్వహణలో చనిపోయిన ఇల్లందు ప్రైవేట్ కన్వీనెన్స్ వెహికల్ డ్రైవర్ కంపా ప్రసాద్ కుటుంబానికి భీమా మరియు ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలి, కాంటాక్ట్ కార్మికులందరికీ వాహన డ్రైవర్లకు పర్మినెంట్ కార్మికులకు ఇచ్చినట్లుగా ఓఆర్ఎస్ మరియు మజ్జిగ ప్యాకెట్లు అందజేయాలి , 2024 మార్చి 31 వరకు అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల సి ఎం పి ఎఫ్ జమ వివరాలతో కూడిన పాస్ బుక్ లు ఇవ్వాలి,ఏదైనా అత్యవసర పనులపై విధులకు హాజరుకాలేని కాంటాక్ట్ కార్మికులకు విధిస్తున్న అమానవీయ పెనాల్టీ రద్దు చేయాలి ,కరోనాతో చని పోయిన కొండాపురం సి.ఎస్.పి కాంట్రాక్ట్ కార్మికుడు పంగా మధుసూదన్ కుటుంబానికి 15 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపునకు చేపట్టిన చర్యలు వేగవంతం చేయాలి పై సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని కోరుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు కే గురుమూర్తి, కే నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, శివరామ కృష్ణ, జె సత్యవతి కే రమణ, సిహెచ్ నాగమణి, కే రమాదేవి, వి అనసూయ తదితరులు పాల్గొన్నారు

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** పల్లెర్ల గ్రామానికి చెందిన తుంగ యాదగిరి మరణించడం జరిగింది వారి కుమారుడు తుంగ నరేష్ చదువుకున్న 2007-2008 పదోవ తరగతి స్నేహితులు11000 వేల రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేసి మనోధైర్యాన్ని ఇచ్చారు.ఇలాంటి సమయంలో అండగా వుంటున్న స్నేహితులను చూసి హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టసుఖాలలో స్నేహితులకు అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో శేఖర్ మహేష్ నగేష్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

# నాగర్ కర్నూల్ ఎంపీగా డాక్టర్ .ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపిస్తాం

- బీఆర్ఎస్ వైపు చూస్తున్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రజలు
- ఆర్ ఎస్పీ నీ గెలిపించడమే లక్ష్యం
- పెంట్లవెల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు

**సీ కే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:** పెంట్లవెల్లి మండల కేంద్రం లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎలక్షన్ సందర్భంగా తదుపరి కార్యచరణ గురించి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ లోక్ సభ ఎన్నికల్లో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని భారీ మెజార్టీ తో గెలిపియాలని మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన తీసుకొస్తా అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆరోజు అన్నారు కానీ ప్రజలు అల్లాడిపోతున్న నీటికి పట్టించుకోని ప్రభుత్వం అంటూ ఆయన ప్రస్తుత ప్రభుత్వంపై మండిపడడం జరిగింది వంద రోజుల్లో 6 గ్యారంటీలు నెరవేరుస్తామన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు నువ్వు ఏం చేస్తున్నావ్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి పై మండిపడడం జరిగింది అనంతరం మండల ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ కాంగ్రెస్ మెడలు వంచి ఆరు గ్యారంటీలు ప్రజలకు అందేలా చేస్తామని లేకుంటే ప్రభుత్వం పై అనేక రకాలైన ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు



కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి
నేటికి ఏమి చెయ్యలేక పూటకో మాట చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారు అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు మీరూ ఎన్ని హామీలు ఇచ్చిన ప్రజలకు చేసేది ఏమీలేదు అంటూ నాగర్ కర్నూల్ లోక్ సభ ఎన్నికల్లో డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను భారీ మెజార్టీ తో గెలువబోతున్నారు అని మీడియా సమావేశంలో మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న
మండల సీనియర్ నాయకులు
జడ్పీటీసీ చిట్టెమ్మ సురేందర్ గౌడ్, ఎంపీపీ ఉమా మహేశ్వరి రాజేష్ ,మండల సింగిల్ విండో చెర్మాన్ విజయరామ రావు, మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు ఎస్.కె ఖాజ, మండల కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్లా సీనియర్ నాయకులు రఫీ తదితరులు పాల్గొన్నారు

## భువనగిరి ఎంపీ అభ్యర్థిగా బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థి పెంట రమేష్ నామినేషన్ దాఖలు



**సి కే న్యూస్ రాజపేట, (మహామ్మద్ జహంగీర్) ఏప్రిల్ 20**
రాజపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది పెంట రమేష్ భువనగిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా ప్రజా పార్టీ బలపరిచిన బహుజన్ ముక్తి పార్టీ నుండి నామినేషన్ దాఖలు చేశారు. శనివారం ఈ సందర్భంగా ఆయన ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనను గెలిపిస్తే సామాజిక న్యాయం పేదలకు కనీస వసతుల ఏర్పాటు తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. ఓటు వజ్రాయుధమని దానిని సద్వినియోగం చేసుకోవాలని ఓటరు దేవుళ్లను కోరారు.

## "గుమ్మడి మహేష్" భౌతికఖాయానికి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే కోరం, విజయ్ గాంధీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 20,**ఇల్లందు పరిధిలోని బొజ్జాయి గూడెం గ్రామానికి చెందిన బంధువులు, ఆత్మీయులు యువకుడు గుమ్మడి మహేష్ అనారోగ్యంతో తుదిశ్వాస విడిచి పరమపదించిన సందర్భంగా ఇల్లందు లోని వారి స్వగ్రామంలో జరిగిన అంతిమయాత్రలో పాల్గొని భౌతిక ఖాయనికి పూలమాలవేసి నివాలిలర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరచిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య" మరియు పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ జడ్పీటీసీ సభ్యులు బట్టా విజయ్ గాంధీ.

## ఆలేరు నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ కు భారీ మెజారిటీ అందివ్వాలి: ఇన్చార్జి వేణుగోపాల్ యాదవ్



**సి కే న్యూస్ రాజాపేట,(మహామ్మద్ జహంగీర్) ఏప్రిల్ 20**
వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఆలేరు నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీ అందివ్వాలని అందుకోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని నియోజకవర్గ ఇన్చార్జి వేణుగోపాల్ యాదవ్ కోరారు. శనివారం రాజాపేట లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామాల నాయకులు కార్యకర్తలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న హాస్టల్ కిరాణా వస్తువులను పట్టుకున్న సీ. ఆర్. పి. ఎఫ్. నాయకులు

- అధికారుల సమక్షంలోనే సిబ్బంది తరలింపు నిర్వహాకం
- తిరిగి హాస్టల్ లోకి కిరాణావస్తువులను చేర్చిన నాయకులు

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 20:**భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి ఓ విద్యార్థి మరణించిన సంఘటన పై పూర్తి విచారణ జరగక ముందే సిబ్బంది హాస్టల్ నుండి మిగిలి ఉన్న కిరాణా వస్తువులను ఆటోలో అక్రమంగా తరలిస్తుండగా, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు ఆటోను అడ్డగించి నిలిపివేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది.హాస్టల్ లో కలుషిత ఆహారం తీసుకొని కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురై, ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి సి.ఎచ్ ప్రశాంత్ మృతి చెందిన విషయం తెలిసిందే. కానీ ఫుడ్ పాయిజన్ కు కారణమైన కిరాణా వస్తువులను ఆటో నెంబర్ %ూ 27/ు% 2170 ఆటో లో శనివారం మధ్యాహ్నం అక్రమంగా తరలిస్తుండగా యాదాద్రి భువనగిరి జిల్లా బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్,భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గ రమేష్ లు ఆటోను అడ్డగించి,ఆటోలోని కిరాణా వస్తువులను తిరిగి హాస్టల్ లోకి పంపించారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కొడారి వెంకటేష్ మాట్లడుతూ..గురుకుల పాఠశాలల కో- ఆర్డినేటర్ రజని మేడం, రెవెన్యూ డివిజన్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి జైపాల్ రెడ్డి లు హాస్టల్ తనిఖీ చేస్తున్న సమయంలోనే హాస్టల్ సిబ్బంది అక్రమంగా కిరాణా వస్తువులను ఆటోలో తరలించే ప్రయత్నం చేసారని ఆయన ఆరోపించారు.ఆటోను ఆపి డ్రైవర్ ను అడుగుతున్న సమయంలో హాస్టల్ సిబ్బంది ధనుంజయ్ వచ్చి ఆర్డీవో అనుమతి తో పంపిస్తున్నామని చెప్పగా ఆర్డీవో కు ఫోన్ చేయగా నాకు సంబంధం లేదని చెప్పాడని వెంకటేష్ తెలిపారు.ఆటోను స్వాధీనం చేసుకుని పంచనామా చేయాలని పట్టణ ఎస్సై అరుణ్ కుమార్ కు పోన్ లో పిర్యాదు చేయగా,మాకు సంబంధం లేదని, కిరాణా వస్తువుల శాంపిల్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్ ద్వారా గతంలోనే సేకరించినట్లు ఎస్సై అన్నట్లు వెంకటేష్ తెలిపారు.గురుకుల పాఠశాల రీజనల్ కో- ఆర్డినేటర్ రజని మేడంకు పోన్ చేయగా ఆమె స్పందించక స్పందించక పోవడంతో అట్టి కిరాణా వస్తువులను తిరిగి హాస్టల్ లోకి పంపించామని ఆయన అన్నారు.గురుకుల పాఠశాలలకు సరఫరా చేసే కిరాణా వస్తువులలో నాణ్యత లోపించినట్లు స్పష్టంగా అర్థం అవుతుందని ఆయన అన్నారు.కిరాణా వస్తువులను సరఫరా చేసే కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.హాస్టల్ లో జరిగిన సంఘటన పై పూర్తి స్థాయిలో విచారణ ముగిసేవరకు ఎలాంటి కిరాణా వస్తువులను హాస్టల్ నుండి తరలించరాదని ఆయన డిమాండ్ చేశారు.ఆహార భద్రతా అధికారులు శాంపిల్స్ సేకరించి,ల్యాబ్ కు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రశాంత్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆయన కోరారు..



## ఈదురు గాలుల వడగండ్ల వానతో జాల లో 57 ఎకరాల పంట నష్టం......





ప్రాథమిక అంచనా నివేదిక సమర్పించిన ఏవో మాధవి బృందం......

**సి కే న్యూస్ రాజాపేట, (మహామ్మద్ జహంగీర్) ఏప్రిల్ 20 :**
రాజపేట మండలం జాల గ్రామ రెవెన్యూ పరిధిలో ఈదురు గాలుల వడగండ్ల వానతో 57 ఎకరాల పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయాధికారిని మాధవి తెలిపారు. శనివారం పంట నష్టం అంచనా వేసేందుకు ఏవో బృందం క్షేత్ర పరిశీలన చేశారు. 30 ఎకరాల వరి, 27 ఎకరాలలో మామిడి పంట నష్టం జరిగిందని ప్రాథమిక సర్వేలో తేలిందని ఏవో చెప్పారు. వివరాలను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు చెప్పారు.



# క్యాన్సర్ బాధితుడికి చేయూత....



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 20,**క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న భద్రాచలం పట్టణా నికి చెందిన అప్పల రెడ్డికి మనూస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ అర్బన్ చిల్డ్రన్స్ అను స్వచ్ఛంద సంస్థ 5000 రూపాయల విలువచేసే నిత్యవసర వస్తువులను అందించి ఆదుకుంది. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులైన ఎం విజయలక్ష్మి మాట్లాడుతూ. మనూస్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో వివిధ కారాణాలతో ఇబ్బందులు పడుతున్న వారికి చేయూత నందించడం జరుగుతుందని అన్నారు. భద్రాచలం పట్టణానికి చెందిన అప్పల రెడ్డి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సంస్థ ద్వారా ఐదు వేల రూపాయల నిత్యవసర వస్తువులు అందించడం జరిగిందని తెలియజేశారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పరిచేందుకు మన హెల్పింగ్ హాండ్స్ ఫర్ అర్బన్ చిల్డ్రన్స్ ఆర్గనైజేషన్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు


## మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామినేషన్ కు మద్దతుగా భుంపల్లి అక్బర్ పేట కాంగ్రెస్ కార్యకర్తలు



**చేగుంట ఏప్రిల్ 20 ( సి కె న్యూస్ )**మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు నామినేషన్ వేస్తున్న సందర్భంగా ఈరోజు దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం నుంచి తరలి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
అక్బర్ పేట భూంపల్లి మండలం నుండి మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బయలుదేరిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరు వెంకటస్వామి గౌడ్, మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్, ఉపాధ్యక్షుడు గజబీంకార్ అశోక్, మహిళ అధ్యక్షురాలు కూతురి సుమలత, భూంపల్లి ఎంపిటిసి అబ్బుల ఉమారణి బాలా గౌడ్, పోతారెడ్డిపేట ఎంపీటీసీ మంద చంద్రసాగర్, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్ళినారు.

## యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం.

- ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు






**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 20:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని బీర్ల ఐలయ్య గారు ప్రజలను కోరారు.గుట్టలో చిరు వ్యాపారులను,ఆటో కార్మికుల,వద్దకు వెల్లి ఓటును అభ్యర్థించారు.ముందుగా గుండ్లపల్లి లోని నూతన దుర్గమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ తర్వాత ప్రచారం ప్రారంభించారు.ఈ ప్రచారంలో యాదగిరిగుట్ట మండల ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు**
యాదగిరిగుట్టలోని మున్నూరు కాపు సత్రం వద్ద కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు జరిగాయి,బొమ్మలరామారం మండలంలోని మైలారం గ్రామం నుండి,గుండాల మండలం బండ కొత్త పల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.బొమ్మలరామారం మండలంలోని మైలారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ వడ్లకొండ ఆనంద్,మాదిరెడ్డి రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఏనుగు రవీందర్ రెడ్డి ,సుదర్శన్ గౌడ్ ,జగదీష్ గౌడ్ ,నర్సింహ, కడెం సత్యనారాయరణ,గుండాల మండలం బండ కొత్త పల్లి గ్రామం నుండి బిఆరెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోల యాకన్న,మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాటిపాముల సోమాచారి,వార్డు మెంబర్,కోడారి ఆంజనేయులు,కమ్మగాని రవి,గంగపురం శ్రీను,కొడారి మహేష్,గంగపురం అశోక్,బాధే అశోక్,సుధాకర్,రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి జూపల్లి ప్రధాన అనుచరులు

- చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మంత్రి జూపల్లి ప్రధాన అనుచరులు



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:**
ఇరాని చాయ్ రంజిత్ కుమార్ ఆచారి వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని శనివారం నూతన వధూవరులను ఆశీర్వధించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కొప్పునూరు గ్రామ మాజీ సర్పంచ్ జంగ బిచుపల్లి యాదవ్ బడికెల బాలు యాదవ్. చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామానికి చెందిన బాణాల ఈశ్వరమ్మ ఆహ్వానం మేరకు కొప్పునూర్ గ్రామంలో వారి ఇంటి దగ్గర జరిగిన వారి కుమారుడు రంజిత్ కుమార్ ఆచారి జోత్స్న ల వివాహ రిసెప్షన్ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు జంగ బిచుపల్లి యాదవ్ ,బడికెల బాలు యాదవ్ ,వడ్డెమాన్ బిచ్చన్న, పసుల భరత్ ,మధు ,మహేష్ ,తదితరులు ఆశీర్వదించారు

## విశ్వశాంతి లో వాటర్ ప్లాంటుకు వితరణ.



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు వితరణగా ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు యార్లగడ్డ భవాని, జయరాం తమ పాకెట్ మనీ సొమ్ము రూ. 10,000 విరాళంగా అందజేశారు.
సత్తుపల్లి మండలం బుగ్గపాడుకు చెందిన ఆ విద్యార్థుల తండ్రి యార్లగడ్డ దయానంద్ ఈ మొత్తాన్ని పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. కృతజ్ఞతగా పాఠశాల యజమాన్యం నాగేశ్వరరావు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి దయానందను శాలువా, జ్ఞాపికతో అభినందించారు.
ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ మాట్లాడుతూ
పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఉపయోగకరంగా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.
ప్రతి విద్యార్థి తాను చదువుకున్న పాఠశాలను మరువరాదన్నారు.

## ఈరోజు ఉదయం ఒంగోలు నగరంలోని 34వ డివిజన్ నందు డివిజన్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో

● పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియుఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ దామచర్ల జనార్ధన్ రావు



20 ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి(పెంచలయ్య )
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా 34వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజికాభివృద్ధి, సంక్షేమ పాలన అందించిన ప్రజా నాయకుని అడుగు జాడల్లో నడవడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు అత్యతం ప్రాధాన్యమిచ్చే చంద్రబాబు నాయుడు లాంటి నాయకునితో పని చేసే అధృష్టం రావడం సంతోషంగా ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని, గెలిపించుకుని గౌరవ సభలో మళ్లీ ముఖ్యమంత్రిగా కూర్చోబెట్టే బాధ్యత మన అందరం తీసుకొని పనిచేయాలని సందర్భంగా నాయకులకి మరియు కార్యకర్తలకీ సూచించడం జరిగినది.ఈ కార్యక్రమం లో యోగయ్య యాదవ్ గారు,డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు.




సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక మసీదు రోడ్ లో గాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు టిడిపి శ్రేణులు నాయకులు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోట్రూ వెంకట రామారావు టీడీపీ పట్టణ అధ్యక్షులు వినుకొండ రమేష్ సత్తుపల్లి మండల అధ్యక్షులు తిమ్మిడి రాంబాబు తెలుగుయువత నాయకులు మల్లూరు మోహన్ ఉండవల్లి శ్రీకాంత్ నాయకులు పరుచూరి రమేష్ రాము కోటయ్య అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూనియర్ న్యాయవాదులు అనునిత్యం అధ్యయనం చేయాలి.

● ఐఏఎల్ స్టడీ సర్కిల్ లో సత్తుపల్లి సీనియర్ సివిల్ ఏ.జడ్జి అరుణ కుమారి



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.నూతనంగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన జూనియర్ న్యాయవాదులు అనునిత్యం కేసుల తీర్పులను అధ్యయనం చేయాలని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జ్ అరుణ పిలుపునిచ్చారు. సత్తుపల్లి కేంద్రంలోని కళాభారత్ భవనంలో ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఇమావలి అధ్యక్షతన జరిగిన జరిగిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్ ) జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టడీ సర్కిల్ కు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌరవప్రదమైన వృత్తి నీ ఎంచుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఒక వ్యక్తి ప్రాణాన్ని కాపాడటానికి న్యాయవాద వృత్తి ఎంతో తోడ్పడుతుందన్నారు . తెలంగాణ బార్ అసోసియేషన్ సభ్యులు దుస్సా జనార్ధన్ మాట్లాడుతూ నూతనంగా వచ్చిన చట్టాలను అధ్యయనం చేయాల్సిన అవసరం జూనియర్ న్యాయవాదుల మీద ఉందన్నారు. వాస్తవానికి 152 సంవత్సరాల క్రితం రాసిన ఐపీసీని మార్చటంలో తప్పేమీ లేదని కానీ అందులో బిజెపి తన విధానాన్ని ప్రవేశపెట్టడమే ఇబ్బందికరమైన అంశమన్నారు. నూతన చట్టాల గురించి ఉపన్యాసించిన ఖమ్మం జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ మామిడి హనుమంతరావు మాట్లాడుతూ ఐపీసీలో బ్రిటిష్ కాలం నాటి 22 సెక్షన్లను తొలగించారన్నారు. సిఆర్పిసి లో 17 సెక్షన్లను తొలగించడంతోపాటు ఆరు సెక్షనలను కలిపారని ఆయన వివరించారు. నూతనంగా ప్రవేశపెట్టిన న్యాయ సంహిత చట్టాలలో ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ గురించి ప్రముఖంగా ప్రస్తావించారని ఆయన తెలియజేశారు. అప్పటి చట్టాలు రాసినప్పుడు డిజిటల్ రంగంలో అంత అభివృద్ధి జరిగలేదని, ఇప్పుడు జరిగిన డిజిటల్ రంగా అభివృద్ధినీ తోడ్పాటు చేసుకొని ఈ చట్టాల్లో పొందుపరిచింది అన్నారు. వాస్తవానికి సత్వరం న్యాయ పేరుతో ఈ చట్టాలు తెచ్చినప్పటికీ ప్రస్తుతానికి ఉన్న కోర్టుల సంఖ్య , జడ్జ్ లు ఇతర యంత్రాంగం లేని సమస్యతో మళ్లీ కథ మొదటికే వస్తుందన్నారు. ముఖ్యంగా 124 ఎ ను పొందుపరిచి బిజెపి తన మార్కును చూపించుకుందన్నారు. రాజా ద్రోహం పేరు తొలగించి దేశద్రోహం గా మార్చిందన్నారు . ఈ సెక్షన్ ప్రకారం దేశ సార్వభౌమా అధికారానికి, సమగ్రతకు నష్టం వాటిలితే ఎవరి మీద నైనా దేశద్రోహం కేసు పెట్టి అరెస్టు చేయొచ్చు అన్నారు. ఒకసారి దేశద్రోహం కేసు నమోదైతే దానికి శిక్ష మరణ దండ నేనని ఆయన తెలియజేశారు . వరంగల్ ఆదర్శ లా కళాశాల అధ్యాపకులు పి తేజ రెడ్డి కుటుంబ చట్టాల గురించి ఉపన్యసించారు. మన పురాణాల నుంచి కుటుంబ చట్టాలు ఏర్పడ్డాయి అన్నారు. ఏ మతానికి ఆ మతం చట్టాల రూపంలో తమ యొక్క పురాణాలను , సంస్కృతి సాంప్రదాయాలను ఫ్యామిలీ లా లో ప్రవేశపెట్టిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐఏఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్ ఓరుగంటి శేషగిరిరావు ఉపాధ్యక్షులు కే ఉమామహేశ్వరరావు , టి అరుణ, కోశాధికారి శరత్ బాబు ,సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదేమ్స్, సీనియర్ న్యాయవాదులు ఎస్ లక్ష్మణరావు , కే వెంకటేశ్వరరావు , ఎం అజయ్ కుమార్ , సిహెచ్ కృష్ణ ప్రసాద్ , ఎస్ కే బుజ్జి సాహెబ్, కే విజయ్ కుమార్ , సిహెచ్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలపై దాడికి కుట్ర పన్నడం హేయమైన చర్య.



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణ్ రావు



ఖమ్మం / తల్లాడ, ఏప్రిల్ 20, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావుపై కొందరు దుండగులు దాడికి కుట్ర పన్నడం హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు అన్నారు. శనివారం తల్లాడ మండలం అన్నారుగూడెంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది అన్నారు. ముగ్గురు ముఖ్యమంత్రుల క్యాబినెట్ లో మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకుడిపై ఇలాంటి దాడికి కుట్ర పన్నడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. జిల్లాలో ఇటువంటి నీచమైన రాజకీయాలు ఏనాడు జరగలేదని అభివృద్ధి ప్రదాతపై కుట్ర పొందటం ఎవరు సహించబోరని హెచ్చరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రెండు రాష్ట్రాల ప్రజలకు సుపరిచితులుగా మంత్రి తుమ్మల ఉన్నారని గుర్తు చేశారు. ఇటువంటి కుట్రలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కుట్రకు సూత్రధారులు ఎవరో త్వరలోనే తెలుస్తుందని, వారికి తొందరలోనే తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనది ప్రజలే ప్రభువులు

● మెడికల్ కళాశాల విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించిన
● సమాచార హక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ కన్నబోయిన ఉషారాణి



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 20 ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనది అని సమాచార హక్కు పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి అన్నారు. శనివారం నార్కెట్ పల్లి మెడికల్ కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు పై సెమినార్ లో అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న యువత, విద్యార్థులు, చదువుకున్న వారు తప్పనిసరిగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని జాతీయ చైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు సూచించారు. దేశంలో లోకసభ ఎన్నికలు ప్రారంభమయ్యాయనీ ఐదు దశలలో జరగనున్న ఎన్నికలలో ఇప్పటికే మొదటి దశ ఎన్నికలు జరిగాయని వివరించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఓటర్లు బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కు ను వినియోగించుకోవాలనీ సూచించారు.
ఎన్నికలలో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరక్షరాస్యులు, పేదలు ఓటింగ్ లో పాల్గొంటూ తమ ఓటు హక్కును ఎక్కువ శాతం వినియోగించుకుంటున్నారనీ చెప్పారు. పట్టణ ప్రాంతాలలో చదువుకున్న వారు కొంతమంది ఓటుకు దూరంగా వుండటం వల్ల ఓటింగ్ శాతం తక్కువ నమోదవుతున్నధని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో హైదరాబాద్ లో తక్కువ ఓటింగ్ శాతం మాత్రమే పోల్ అవడం ఇందుకు ఉదాహరణ అని తెలిపారు. సమాజం నుంచి ప్రతి మనిషి ప్రతి ఫలం పొందుతున్నందున, ఓటింగ్ విషయంలో చదువుకున్న వారు, ఓటు వేయని వారు తమ వైఖరి మార్చుకోవాలని స్పష్టం చేశారు. విద్యావంతులు దీనిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మెడికల్ కళాశాల విద్యార్థులు వంద శాతం ఓటింగ్ లో పాల్గొంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు. అధికార యంత్రాంగం ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని, ఓటర్లుగా మన వంతు భాధ్యత మనం నిర్వహించాలన్నారు.
ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. ఒక వేళ అభ్యర్థులు ఎవరు నచ్చని పక్షంలో నోటా కు ఓటు వేయాలనీ సూచించారు. ఎన్నికలలో అక్రమాల నిరోధానికి సీ-విజిల్ ఆఫ్ ని డౌన్లోడ్ చేసుకుని అక్రమాలపై పిర్యాదు చేయాలని కోరారు.
జల సాధన సమితి జాతీయ అధ్యక్షులు దుషార్ల సత్యనారాయణ మాట్లాడుతూ
ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులని చెప్పారు. నాయకులు అందరు ప్రజలకు సేవకులని చెప్పారు. మన రాజ్యాంగం సుప్రీం అని వివరించారు.
ఎన్నికలలో వున్న కలుపును మహిళలు తమ ఓటు తో ఏరిపారేయాలనీ సూచించారు. కామినేని ఆసుపత్రి సూపరిన్డెంట్
కల్నల్ డా. ఎడ్విన్ లూథర్ మాట్లాడుతూ విద్యార్థులు ఓటు హక్కు పై అవగహన పెంచుకొని పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి, కామినేని మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.రంగారావు, పీఆర్వో కిరణ్, సందీప్, అజ్మాత్,
ఎం.డీ. సాధత్అలీ, కామినేని మెడికల్ కాలేజీ సిబ్బంది, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సభ్యులు, మెడికల్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 20,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 74వ జన్మదినం సందర్భంగా భద్రాచలం కూనవరం రోడ్డులో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ కేక్ కట్ చేసి, బాణ సంచా పేల్చి ఆనందోత్సవాలు పంచుకున్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ని ప్రపంచ దేశాలకి పరిచయం చేసి, దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి ఆంధ్రప్రదేశ్ ని తీసుకెళ్లిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు.
తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి కాబోయే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని భద్రాచల సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్ళు ఉండాలని నాయకులు ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొడాలి శ్రీనివాస్, షేక్ అజీమ్, కంబంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం, దుక్కిపాటి ప్రకాష్ రావు, పోటు నరసింహారావు, పసుపులేటి రాంబాబు,నర్రా రాము, సురేష్, బత్తుల శ్రీనివాస్, గొర్ల రామకృష్ణ, బత్తుల శ్రీనివాస్, ఏలూరు రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## వైసీపీని గద్దె దింపేందుకు ప్రజలుసిద్ధం :జనసేన నాయకులు తీగల చంద్రశేఖర్



తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (20-04-2024)వైసీపీ ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. చిల్లకూరు లోని మిక్స్ డ్ కాలనిలో శనివారం ఎన్ డి ఏ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే,అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, బాధ్యతాయుత సిఎం పదవిలోఉండి,పవన్ కళ్యాణ్ ను వ్యక్తిగత దూషణ చేస్తు, కోడ్ ను ఉల్లంఘించిన జగన్ పై ఈసీ చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యక్తిగత జీవితం గురించి విమర్శలు చేస్తున్న జగన్ ను ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్నీ విధాలుగా అభివృద్ధి చెందుతుందని, ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కు సైకిల్ గుర్తుపై , ఎంపీ అభ్యర్థి వర ప్రసాద్ కు కమలం గుర్తు పై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఇంద్రవర్ధన్, సాయి, తిరుపాల్, సచ్చల శ్రీను, వెంకటేశ్వర్లు, అక్బర్, క్రాంతికుమార్, వేణు, శ్రీనాథ్, తరుణ్ పాల్గొన్నారు

# గూడూరు లో అంగరంగ వైభవంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు.గూడూరు లో చంద్రబాబు నాయుడు మహిళలతో ముఖాముఖీ కార్యక్రమం



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (20-04-2024)**హెలిపాడ్ వద్దకు చేరుకొని అపూర్వ స్వాగతం పలికి పుష్ప గుచ్ఛాలు అందజేసిన ఎన్డీఏ కూటమి తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు, గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాసిం సునీల్ కుమార్, టీడీపీ, బీజేపీ,జనసేన నాయకులు.
వేలాదిగా తరలివచ్చిన మహిళా లోకం మధ్యలో కేకు కట్ చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.మహిళా లోకాన్ని ఉద్దేశించి ప్రసంగించిన నారా చంద్రబాబు నాయుడు.
మహిళలు, బాలికల
కేరింతలు, అరుపులతో మార్మోగినగూడూరు పట్టణం.
తిరుపతి జిల్లా గూడూరు పట్టణం గూడూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాసిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు చంద్రబాబు నాయుడు సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా హెలిపాడ్ నుండి గూడూరు లోని సభా ప్రాంగణంలోకి చేరుకొని, రక్తదానం శిబిరం లో టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు రక్తదానం కార్యక్రమం ను సందర్శించి, అనంతరం సభా వేదిక పైకి విచ్చేసారు. అంతకుముందు మహిళా నాయకులు చక్రాల ఉష, గుండాల లీలావతి మాట్లాడు తూ, వైసీపీ అరాచకపాలన కు అంతం పలికి, టీడీపీ జనసేన బీజేపీ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని మహిళలకు తెలిపారు.సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. మరికొందరు మహిళా నాయకురాళ్లు మాట్లాడారు. గూడూరు మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుతం గూడూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాసిం సునీల్ కుమార్ మాట్లాడు తూ, పెద్దాయన చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు గూడూరు పట్టణం లో అదికూడా మహిళల మధ్యలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. పెద్దాయన నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని మీ అందరి ఆశీస్సులు ఇవ్వాలని మహిళలను ఉద్దేశించి తెలియజేసారు. మహిళ లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ బీజేపీ జనసేన ఐకమత్యం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు.గూడూరు ఎమ్మెల్యే, ప్రస్తుతం తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు మాట్లాడు తూ, ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి తన కుటుంబ సభ్యులు తరపున, బీజేపీ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వైసీపీ లో దళితులకు విలువ లేదని, నేను పార్టీ కోసం చేసిన సేవలను దృష్టిలో పెట్టుకోకుండా ఒక ఆకులా విసిరేయడం జగన్ మోహన్ రెడ్డి, నిబద్ధత అన్నారు. వైసీపీ పార్టీ లో అన్నీ జగన్ రెడ్డే అని దళితుల కు అసలు విలువ లేదని, రాబోయే కొన్ని రోజుల్లో జగన్ రెడ్డి ఒక్కడే మిగిలిపోతాడు అని తెలిపారు.వైసీపీ పార్టీ డ్రామా కంపెనీ లాగా తయారైందని, జగన్ రెడ్డి పాలన లో ఉన్నంత అవినీతి దేశంలో ఎక్కడ కూడా లేదని తెలియజేసారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అభివృద్ధి ప్రధాత, దశ దిశ కలిగిన మహోన్నత వ్యక్తి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ఈ నియంత్రుత్వ పాలన పోవాలంటే,చంద్రబాబు నాయుడు ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా చేసుకుంటేనే అభివృద్ధి చెందుతుందని తెలిపారు.సిలికా, ఇసుక అక్రమంగా రవాణా చేస్తూ, కోట్లు సంపాదించుకుంటున్నావ్. ఇది ఎవరి సొత్తు జగన్ రెడ్డి. అయ్యా జగన్ రెడ్డి నువ్వు జైల్లో ఉంటే, నీ సొంత చెల్లి దాదాపు 3వేలు కిలోమీటర్లు పాదయాత్ర చేసి నిన్ను సీఎం అయ్యేలా చేస్తే కనీసం ఆమెను పట్టించుకున్న పాపాన పోలేదు. నువ్వు తల్లి ని కూడా పక్కన పెట్టిన గొప్ప వ్యక్తి వి జగన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. రాష్ట్రం బాగుండాలి అంటే చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి గా,అలాగే తిరుపతి ఎంపీ అభ్యర్థి గా నన్ను, గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి గా సునీల్ కుమార్ ని అత్యధిక ఓట్లు మెజారిటీ ఇచ్చి గెలిపించాలని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడు తూ, ఈరోజు ఈ సభ చూస్తుంటే చాలా ఆనందం గా ఉందన్నారు. నేను నా 45సంవత్సరాల రాజకీయ జీవితం లో పుట్టినరోజు ఎప్పుడు జరుపుకోలేదని, ఈరోజు ఇంతమంది మహిళల మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం నా పూర్వ జన్మసుకృతం అన్నారు. మహిళల కోసం నేను పొదుపు పథకాన్ని ప్రవేశపెట్టి, మిమ్మల్ని ఆర్థికంగా బలోపేతం చేసింది ఎవరో తెలుసు కదా, అలాగే దీపం పథకం ప్రవేశపెట్టిన ఘనత కూడా ఎవరిదో మీకు బాగా తెలుసు అని, రాబోయే రోజుల్లో టీడీపీ, జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రతీ కుటుంబం లో 18సంవత్సరాలనుండి 59సంవత్సరాలలోపు మహిళలకు నెలకు 1500రూపాయలు ఇచ్చి మీరు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తాను అని, అలాగే ఆడబిడ్డ నిధి కింద చదువుకునే పిల్లలకు 15000రూపాయలు ఇస్తానని, వృద్ధులు, మహిళ లకు పింఛన్ 4000రూపాయలు ఇస్తానని, అలాగే వికలాంగులకు 6000ఇస్తానని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, వారికి భరోసా నగదు ఇస్తానని, ఇల్లు లేని ప్రతీ ఒక్కరికి ఇల్లు ఇస్తానని, జగన్ రెడ్డి ఇచ్చింది ఇళ్ళు కాదు అని గూళ్ళు అని, మా ప్రభుత్వం రాగానే ఇల్లు ఇచ్చి, ఇల్లు కట్టుకునేందుకు రుణాలు కూడా ఇస్తానని,సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజలందరికి ఆమోదయోగ్య మైన పరిపాలన అంటే ఏంటో చూపిస్తా అని తెలియజేసారు. అలా జరగాలి అంటే తిరుపతి ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావుని, గూడూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాసెంజర్ సునీల్ కుమార్ ని అత్యధిక ఓట్ల మెజారిటీ తో గెలిపించాలని, అలా గెలిపించినప్పుడే మీరు అనుకున్న పనులు అవుతాయి అని తెలిపారు. కాబట్టి తిరుపతి ఎంపీగా వరప్రసాద్ రావ్ ని, గూడూరు ఎమ్మెల్యే గా సునీల్ కుమార్ ని గెలిపించమని మిమ్మల్ని కోరుకుంటున్నాను అని తెలిపారు. జగన్ రెడ్డి ఇన్నిరోజులు బటన్ నొక్కి ప్రజల సొమ్ము అబాసుపాలు చేస్తే, ఈసారి మీరందరూ గట్టిగా సైకిల్ గుర్తు, కమలం గుర్తు పైన బటన్ నొక్కి దేశం లో బీజేపీ ని, రాష్ట్రం లో బీజేపీ టీడీపీ జనసేన కూటమి అభ్యర్థులనుఅత్యధిక స్థానాలలో గెలిపించాలని మహిళలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్,మాజీ ఎమ్మెల్యే లు కురుగొండ్ల రామకృష్ణ, నెలవల సుబ్రహ్మణ్యం, వాకాటి నారాయణ రెడ్డి, గంగాప్రసాద్ నాయుడు,సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ, శీలం కిరణ్ కుమార్, పనబాక కృష్ణయ్య, పురుషోత్తం రెడ్డి,తీగల చంద్రశేఖర్, టీడీపీ జనసేన బీజేపీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**20 ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి పెంచలయ్య**
టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు జన్మదిన దిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు శనివారం ఉదయం ఒంగోలు నగరంలోని 34వ డివిజన్ నందు డివిజన్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు టీడీపీ, జనసేన మరియు బీజేపీ పార్టీల ఏమ్మెల్యే అభ్యర్థి శ్రీ దామచర్ల జనార్ధన్ రావుపాల్గొని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా 34వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచిసంతోషాన్నిపంచుకున్నారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజికాభివృద్ధి, సంక్షేమ పాలన అందించిన ప్రజా నాయకుని అడుగు జాడల్లో నడవడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు అత్యతం ప్రాధాన్యమిచ్చే చంద్రబాబు నాయుడు లాంటి నాయకునితో పని చేసే అధృష్టం రావడం సంతోషంగా ఉందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని, గెలిపించుకుని గౌరవ సభలో మళ్లీ ముఖ్యమంత్రిగా కూర్చోబెట్టే బాధ్యత మన అందరం తీసుకొని పనిచేయాలని సందర్భంగా నాయకులకి మరియు కార్యకర్తలకీ సూచించడం జరిగినది.ఈ కార్యక్రమం లో యోగయ్య యాదవ్ గారు,డివిజన్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# కొత్తగూడెం అదనపు జిల్లా జడ్జి బదిలీ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 20,**తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలలో జిల్లా కోర్టులను ఏర్పాటు చేసిన క్రమంలో, అప్పటి తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు 2022 సంవత్సరం జూన్ రెండున ఖమ్మం మొదటి అదనపు జిల్లా జడ్జిగా పని చేస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా జడ్జిగా ఏం శ్యామ్ శ్రీ నియమితులయ్యారు. తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 46 మంది అదనపు జిల్లా జడ్లను బదిలీ చేశారు. ఈ క్రమంలో మొదటి అదనపు జిల్లా పనిచేసి పనిచేస్తున్న ఎం శ్యాం శ్రీ ని సూర్యాపేట జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జిగా బదిలీ బదిలీ చేసినట్లుగా ఉత్తర్వులు అందాయి.



# నెల్లటూరు సచివాలయ వా లంటీర్లు మూకుమ్మడి రాజీనామా

- నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మురళి అన్న గెలుపుకు కృషి చేస్తాం
- సచివాలయ వాలంటీర్లులి



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (20-04-2024)**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవారికి చేరేందుకు వాలంటరీ వ్యవస్థ ఏర్పాటు చేశారు. ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డికి ప్రజల్లో వచ్చే ఆదరణ చూసి అక్కసుతో వాలంటీర్లను తొలగించమని వారికి సంబంధించిన వారితో ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.ఆ పిర్యాదుకు స్పందించిన ఎన్నికల కమిషన్ సంక్షేమ పథకాలు వాలంటీర్లు అందజేయకూడదని ఆదేశాలు జారీ చేశారు. మాకు ఉపాధి కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా గూడూరు నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు ఎద్దల నరేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నెల్లటూరు సచివాలయ పరిధిలో వైసిపి నాయకుడు దయాకర్ యాదవ్,సాయి యాదవ్ సహకారంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీధర్ గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు

# వేసవి క్రీడా శిక్షణా శిబిరములు-2024 నిర్వహించుటకు దరఖాస్తుల ఆహ్వానము...

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 20:**రాష్ట్ర క్రీడా ప్రాదికార సంస్థ సహకారంతో జిల్లా కలెక్టర్,యాదాద్రి భువనగిరి జిల్లా ఆదేశానుసారం జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయం ఆద్వర్యంలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతములలో 2024, మే 1 వ తేది నుండి 31 వ తేది వరకు 12 నుండి 14 సంవత్సరాల వయస్సు కలిగిన బాలబాలికలకు వివిధ క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు (నాన్- రెసిడెన్షియల్) నిర్వహించుటకు గాను సీనియర్ క్రీడాకారులు / జాతీయ స్థాయి క్రీడాకారులు/ వ్యాయామ ఉపాధ్యాయులు (%ూజుం/ాణం%) నుండి దరఖాస్తులు కోరడమైనది.సీనియర్ క్రీడాకారులు/జాతీయ స్థాయి క్రీడాకారులు ఐతే వారు సాదించిన ప్రగతికి సంబందించిన ధ్రువపత్రముల కాపీలను కూడా దరఖాస్తు వెంట జత పరచవలెను.ఒక్కొక్కరు ఏదేని ఒక్క క్రీడకు మాత్రమే శిక్షణ ఇచ్చుటకు దరఖాస్తు చేసుకొనవలెను.1. శిక్షణ శిబిరము నిర్వహించిన వారికీ గౌరవ వేతనము ఇవ్వబడును.2. శిక్షణ శిబిరము నిర్వహించుట కొరకు క్రీడా సామాగ్రి ఇవ్వబడును.3. శిక్షణ శిబిరములో పాల్గొన్న క్రీడాకారులకు శిక్షణ గుర్తింపు పత్రం ఇవ్వబడును.గ్రామీణ ప్రాంతములలో స్థానికంగా వుండి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించగలిగే వారు నిర్వహించదలచిన క్రీడా%శీ%శము, ప్రదేశము గ్రామము క్రీడా వివరములు మరియు మొబైల్ నెంబర్ తో కూడిన దరఖాస్తు చేసుకొనవలెను. దరఖాస్తులు జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయము, రూమ్ నెంబర్ %ూ4, 2అం% ఫ్లోర్, న్యూ కలెక్టర్ బిల్డింగ్, రాయగిరి, భువనగిరి నందు తేది. ఏప్రిల్ 23, 2024 సాయంత్రం 5 గం,, లోగా సమర్పించవలెను. ఇందుకు సంబందించిన ఇతర వివరములకు 8309992451 నెంబర్లను సంప్రదించగలరు.

# నేడే నల్గొండ పార్లమెంటు సన్నాక సమావేశం

- ముఖ్య అతిథిగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రాజీవ్ ప్రాగణం సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 20**

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలో రాజీవ్ ప్రాంగణంలో పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని హుజూర్నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. సభ స్థల ఏర్పాట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పరిశీలించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ,భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు శ్రీ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి వస్తున్న తరుణంలో వారి ఆధ్వర్యంలో నేడు సాయంత్రం 5.30 సమావేశం జరుగుతుందని

మంత్రి ఉత్తమ్ వారి ఇంటి ఎదురుగా సభ స్థలం రాజీవ్ ప్రాంగణంలో జరుగునని తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసిభారీ మెజారిటీతో క్యామ మల్లేష్ ని గెలిపిద్దాం

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీల పథకాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోని ప్రభుత్వం ఓట్లకోసం మళ్ళీ ఊరు ఊరు తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి బుద్ధి చెప్పే సమయం వచ్చింది ఆత్మకూరు మండల ప్రజలు సామాజిక వర్గానికి చెందిన క్యామ మల్లేష్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించి ఢిల్లీలో ప్రశ్నించే గొంతుకగా మనం చూడాల్సిన అవసరం ఉంది అని తెలిపారు ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేసింది ఏమి లేదు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానంలో రెడ్డిలకే టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సామాజిక వర్గానికి చెందిన వరినైనా నాకు భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వడం జరిగింది వారి ఆశీర్వాదంతో ఆత్మకూరు మండల ప్రజల ఆశీస్సులతో భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుకగా అవకాశం ఇస్తే మీ తరపున కొట్లాడుతా అని అన్నారు ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జడ్పీ చైర్ పర్సన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బుడిద బిక్షమయ్య గౌడ్ రాష్ట్ర నాయకులు సుధగాని హరిశంకర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ వివిధ గ్రామల అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తల్లాడలో ఘనంగా తెదేపా అధినేత చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను శనివారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏపీలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరలా తెదేపా అధికారంలోకి రావడం ఖాయమని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సరికొండా శ్రీనివాసరాజు, రావూరి రవి ప్రసాద్, పరుచూరి సురేష్ కృష్ణ, దుగ్గినేని వెంకటయ్య, కొమ్మినేని సత్యనారాయణ, నారపోగు ప్రసాద్, టెంట్ సురేష్, యళ్లంకి వెంకటేశ్వర రావు , కందుల నారాయణ, దారా కృష్ణ, కొత్తపల్లి దానయ్య, వెంకటరాజు, తాతారాజు, కోటం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సెగ్మెంట్ స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాల తరలింపు.

### జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా.

### అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 20,** కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శనివారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ఆర్ డి ఓ ఆఫీస్ లో గల ఈవీఎం గోదామును పరిశీలించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ఉన్న 5 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఈవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నామని, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 316 బ్యాలెట్ యూనిట్లు, 316 కంట్రోల్ యూనిట్లు, 354 వివిప్యాట్లు

రామచంద్ర డిగ్రీ కాలేజ్ స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పర్చడం జరుగుతుందని అన్నారు.

భద్రాచలం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 225 బ్యాలెట్ యూనిట్లు, 225 కంట్రోల్ యూనిట్లు, 252 వివిప్యాట్లు గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో,

అశ్వరావు పేట అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన 230 బ్యాలెట్ యూనిట్లు, 230 కంట్రోల్ యూనిట్లు, 257 వివిప్యాట్లు అశ్వరావు పేటలోని అగ్రికల్చరల్ యూనివర్సిటీ కాలేజీలో భద్ర పర్చడం జరుగుతుందని, ఇల్లందు అసెంబ్లీ సెగ్మెంట్కు కేటాయించిన 302 బ్యాలెట్ యూనిట్లు,302 కంట్రోల్ యూనిట్లు,338 వివి ప్యాడ్లు, ఇల్లందు సింగరేణి బాలికల పాఠశాలలో భద్రపరిచినట్లు, పినపాక అసెంబ్లీ సిగ్మెంటు కేటాయించిన 312 బ్యాలెట్ యూనిట్లు,312 కంట్రోల్ యూనిట్లు,350 వివి ప్యాట్లు మణుగూరుజిల్లా పరిషత్ హైస్కూల్లో భద్రపరిచినట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ , కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల విభాగం తాసిల్దార్ దార ప్రసాద్ కొత్తగూడెం ఎంఆర్ఓ పుల్లయ్య, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సమితి సభ్యులు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ అగర్వాల్ సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి

- అనారోగ్యంతో మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఊదరి సంజీవ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేత



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) ఏప్రిల్ 20:**చౌటుప్పల్ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. చౌటుప్పల్ మండలం ధర్మాజీ గూడెం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఊదరి సంజీవ మంగళవారం అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఇట్టి విషయం ఎంపీపీ కి చరవాణి లో సమాచారం ఇవ్వగానే వెంటనే స్పందించి ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఇట్టి ఆర్థిక సహాయాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, గ్రామ కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, చిన్న కొండూరు మాజీ ఉపసర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జువ్వి నరసింహ, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు డాకోజీ సతీష్, బ్లాక్ కాంగ్రెస్ సభ్యులు ఊదరి శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్రి రామలింగం, ఊదరి స్వామి, ఊదరి రవి, వల్లబోతు సురేష్, ఐతరాజు శివ, ఐతరాజు శ్రీకాంత్, బద్రి మధు, బద్రి ఉపేందర్, దాసరి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం కల్పించండి వైసీపీ అభ్యర్థి మేరిగ మురళీధర్ హాజరైన ఉపాధ్యాయులు



**తిరుపతి జిల్లా గూడూరు సి కె న్యూస్ ప్రతినిధి (20-04-2024)**
శాసనసభ్యుడిగా ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ స్పష్టం చేశారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని తిలక్ నగర్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న కాస్మోపాలిటిన్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన గూడూరు నియోజక వర్గ ప్రవేటు విద్యాసంస్థల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.
రెండో పట్టణ పరిధిలోని తిలక్ నగర్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న కాస్మోపాలిటిన్ క్లబ్ లో గూడూరు నియోజకవర్గ ప్రవేటు విద్యా సంస్థల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ హాజరయ్యారు. మేరిగ మురళీధర్ తో పాటు పలువురు నాయకులను వివిధ ప్రవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్స్ తదితరులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కావాలన్నదే తన ఆకాంక్ష అని తెలిపారు. మీ అందరినీ అడుగుతున్నా ఒక్క అవకాశం కల్పించడం అన్నీ సమస్యలు పరిష్కరిస్తానన్నారు. నా దగ్గర వేల కోట్లు లేవు. ప్రజలకు సేవ చేయాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. మీ అందరి ముందు ధైర్యంగా చెబుతున్నా, నేను అవినీతి పరుడిని, అవకాశ వాదిని కాదన్నారు. ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. సీఎం జగన్మోహన్ రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు యామిని, నాయకులు మల్లు విజయకుమార్ రెడ్డి, నాగులు, మహేంద్ర, సురేష్ రెడ్డి, ప్రవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్లు, ప్రతినిధులు శ్రీకాంత్ రెడ్డి, బాలక్రిష్ణంరాజు, చంద్ర, దశరధరామి రెడ్డి, రూపవతి, నవకోటి తదితరులు పాల్గొన్నారు

## గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మోడీ ఉండాలి అనే నినాదంతో మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం

- బిజెపి పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం



**ప్రజాస్ఫూర్తి జవహర్ నగర్ 20 ఏప్రిల్ 2024.**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ రెడ్డి అధ్యర్యంలో ఈ రోజు ఈటెల రాజేందర్ గారికి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలన్నా రాష్ట్రాలు అభివృద్ధి చెందాలన్నా ప్రధాని మోడీ ఉండాలని నినాదంతో బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు బిజెపి పార్టీ అంటూ ప్రచారాన్ని ఈరోజు మొదలుపెట్టడం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహేందర్ యాదవ్, జిల్లా నాయకులు లిఖిత యాదవ్, మండల నాయకులు వేపుల సన్నీ, రాము నాయక్, శేఖర్ బాబు, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సంగా గణేష్, సాయి రామ్, రాజేశ్వరి, సంపత్, మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశంలో నిజమైన డబుల్ ఇంజన్ సర్కార్లు



- మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి

**సికే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఈనెల 22 వ తేదీ సోమవారం నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొననున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి. నామినేషన్ అనంతరం నిర్వహించనున్న పార్లమెంట్ స్థాయి బహిరంగ సభలో పాల్గొననున్న రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి గార్లు పర్యవేక్షణ అనంతరం మీడియా సమావేశం నిర్వహించిన నాయకులు ఈ సందర్భంగా మీడియా మిత్రులతో హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లుండి నిర్వహించనున్న బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారిగా తరలి రావాలి మల్కాజ్ గిరి పార్లమెంటు ఓటర్లు పట్నం సునీతమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలి దేశంలో నిజమైన డబుల్ ఇంజన్ సర్కార్లు రావాలంటే రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉంది
ప్రస్తుత బి జే పి పార్టీ అసలైన బి జే పి కాదు ఇది కేవలం మోడీ,అమిత్ షా ల బి జే పి మాత్రమే వీరు అదానీ,అంబానీల కోసమే దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానిదే బి ఆర్ ఎస్ పార్టీ చచ్చిన పాముతో సమానం ఆ పార్టీ త్వరలోనే రద్దు కాబోతుంది మతతత్వ బిజెపి,మాయలమారి బి ఆర్ ఎస్ లను చిత్తు చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు మీ మీడియా సహకారం కూడా అవసరం అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అంటూ ఈ మీడియా సమావేశంలో వీరితో పాటు బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,తూంకుంట, శామీర్ పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, యాష్కీ శంకర్ గౌడ్, నియోజకవర్గ నాయకులు గోనె మహేందర్ రెడ్డి,బాలేష్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్లారంలో పలు కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్





**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**
తల్లాడ మండలం మల్లారం గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ పర్యటించారు. పర్యటంలో భాగంగా కీ"శే" మేడి గోపాలరావు, కీ"శే" అద్దంకి కృష్ణ దశదినకర్మలు శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మట్ట దయానంద్ హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అన్నివేళలా అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అన్నారుగూడెంలో పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్







**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 20 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**శనివారం తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ పర్యటించారు. పర్యటనలో భాగంగా గోవింద్ నరసయ్య తులసమ్మ దంపతుల కుమార్తె వధువు రమ్య ప్రధానం వేడుకల పాల్గొని ఆశీర్వదించారు. తూము వెంకటేశ్వర్లు రమాదేవి దంపతుల కుమారుడు వివాహ వేడుకలో పాల్గొని వరుడు బద్రి ని ఆశీర్వదించారు. కాలసాని సోమయ్య లాలమ్మ దంపతుల కుమారుడు వరుడు గోపిరాజు ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై ఆలేరు పట్టణంలో బీర్ల ఐలయ్య ప్రచారం





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 20:**భువనగిరి పార్లమేంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కోరుతూ ఆలేరు పట్టణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలసి గడప గడప ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో హెర్ కటింగ్ షాప్ కటింగ్ చేస్తూ,చాయి షాప్ లో చాయ్ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల ప్రజాప్రతినిధులు,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య స్నేహితుని కుటుంబనికి 50,000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేత



**సికే న్యూస్ అడ్డగూడూర్ ప్రతినిధి(రాజు)ఏప్రిల్ 20:**యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని చిర్రగూడూరు గ్రామానికి చెందిన ఉప్పుల మహేష్ గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెదాడు ఇట్టి విషయం తెలుసుకున్న చిన్న నాటి స్నేహితులు మహేష్ తో పదవ తరగతి చదువుకున్న మిత్రులు యాబై వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేష్ కుటుంబ సభ్యులు చిన్ననాటి స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

# నల్గొండ పార్లమెంటు సన్నాక సమావేశంను దిగ్విజయం చేయండి- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రియల్ 20:కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే నల్గొండ పార్లమెంటు సన్నాహక సమావేశంను దిగ్విజయం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్ట పల్లి నాగార్జున సిమెంట్ అతిథి గృహంలో శనివారం మధ్యాన్యం మండల ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నీటిపారుదల శాఖ మరియు పౌరసరపరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ హుజూర్నగర్ పట్టణంలో రాజీవ్ ప్రాంగణంలో సాయంత్రం 5.30 గం లకు పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు మండల వ్యాప్తంగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నామినేషన్ కు సీఎం రేవంత్ రెడ్డి



చేగుంట. ఏప్రిల్ 20 ( సి కె న్యూస్ ) మెదక్ లోక సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు నామినేషన్ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అనంతరం పట్టణంలో రోడ్ షోలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మైనంపల్లి రోహిత్, మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు, మైనంపల్లి హనుమంతరావు, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఆవుల రాజిరెడ్డి,నర్సారెడ్డి, కాట శ్రీనివాస గౌడ్,హరికృష్ణ,మదన్ రెడ్డి, తూర్పు జగ్గారెడ్డి, జిల్లా నాయకులు, వివిధ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పలు బీఆర్ఎస్ నాయకులను పరామర్శించిన కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం

**కొల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి**

సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జవాయిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బీరయ్య బైక్ ప్రమాదం లో గాయపడి వైద్యం చేయించుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు, ఈ విషయం తెలిసిన కొల్లాపూర్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి,వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పలు బీఆర్ఎస్ కార్యకర్తలను పలకరించడం జరిగింది అనంతరం వారిని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రతి కార్యకర్తను ఆదుకుంటానని ఆయన మాట్లాడుతూ తెలిపారు ఈ సందర్భంగా వారితో పాటు ప్రజాప్రతినిధులు , నాయకులు ,గ్రామప్రజలు , కార్యకర్తలు తదితరులు ఉన్నారు



# మియాపూర్, ప్రశాంత్ నగర్ లో భవాని బైక్ పాయింట్ ఆధ్వర్యంలో చలి వేంద్రం మరియు మజ్జిగ కేంద్రం.




● ప్రారంబిచిన మియాపూర్ కార్పొరేటర్ ఉప్పాలపాటి శ్రీకాంత్



సీ కే న్యూస్ ప్రతినిధి, మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ లో భవాని బైక్ పాయింట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రం మరియు మజ్జిగ కేంద్రం ను మియాపూర్ కార్పొరేటర్ ఉప్పాల పాటి శ్రీకాంత్ ముఖ్య అతిధి గా పాల్గొని చలి వేద్రం ను ప్రారంభించారు

రోజు రోజుకూ ఎండలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఎండలకు నీళ్లకు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ చలివేంద్రం దాహార్తిని తీర్చడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, చలివేంద్రాలు ప్రజల దాహాన్ని తీర్చడానికి ఎంతో దోహద పడుతాయని మరియు బాటసారులు ,,ప్రజలందరూ చలి వేంద్రం ని ఉపయోగించుకోవాలి, నీటి దానం చాల గొప్పదని పేర్కొనడం జరిగినది .వేసవి కాలంలో ప్రజలకు ఉపయోగపడేలా ఇలాంటి చలి వేంద్రలు ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని ఈసందర్భంగా చలి వేంద్రం ఏర్పాటు చేసిన నిర్వాహకులు భవాని బైక్ పాయింట్ వారి ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఉప్పాల పాటి శ్రీకాంత్ అభినదించడం జరిగింది, ఈ కార్యక్రమంలో భవాని బైక్ పాయింట్ యజమాని భీమ్ రావు, హనుమంత్ రావు, శరత్, షఫీ, బీమ్ రాజు, బాలు గౌడ్ , రవి,శేఖర్ యాదవ్,సాగర్, మల్లేష్,కాలనీ వాసులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ఘనంగా నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



చౌటుప్పల్. సీ కే న్యూస్ ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను చౌటుప్పల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి హన్ను భాయ్ ఆధ్వర్యంలో శనివారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎండి హన్ను బాయ్ మాట్లాడుతూ... ఐటి ఫలాలను అందించిన ఘనత నారా చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారికి ఎంతో గుర్తింపును తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ పార్టీ కార్యదర్శి సిలువేరు నరసింహ, మండల పార్టీ అధ్యక్షులు నల్లా పర్వతాలు, పట్టణ అధ్యక్షులు బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, కార్యదర్శి సయ్యద్ వహీనుద్దీన్, ముత్యాల పాపిరెడ్డి, వరకాల వెంకటేశం,సుంకరి జంగయ్య గౌడ్ నూనె వెంకటేశం,సిలివేరు వెంకటేశం, బోధల గణేష్, బోదుల దీపక్,గట్టు లింగస్వామి,పబ్బతి భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రినిటీ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





చౌటుప్పల్. సీ కే న్యూస్ ప్రతినిధి, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో గల ట్రినిటీ పాఠశాల నిర్వహించినటువంటి యూకేజీ నుండి ఒకటవ తరగతికి వెళుతున్నటువంటి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రాం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమమునకు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పిల్లల యొక్క నృత్య ప్రదర్శనలను తిలకించి హార్షం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ... విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణతో మెలిగే విధంగా తల్లిదండ్రులు తయారు చేయాలని సూచించారు . అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన రిటైర్డ్ కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ.. విద్య యొక్క విలువలు తెలుపుతూ విద్య లేని వారిని సమాజం వింత పశువుగా గుర్తిస్తుందని ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని పెట్టుకుని దాన్ని చేదించాలని అన్నారు. చదవగా చదవగా అది మన జీవితంలో భాగమై సంస్కారవంతులుగా మార్చి ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి దోహదపడుతుందని తల్లిదండ్రులను విద్యార్థులను ఉత్తేజ పరుస్తూ మాట్లాడారు. తరువాత ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ20 24వ సంవత్సరంలో తీసుకునే గ్లాడియేషన్ గౌరవాన్ని ట్రినిటీ విద్యార్థులు యూకేజీ పూర్తవ్వగానే పొందుతున్నారన్నారు. ఇదే స్పూర్తితో విద్యార్థినీ విద్యార్థులందరూ డాక్టరేట్ను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు,పాఠశాల సమన్వయకర్తలు, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.